ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఫిబ్రవరి 21, 2026 | సంపుటి - 22 | సంచిక 146 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

విద్యార్థుల సంక్షేమంపై

# సర్కారు ప్రత్యేక దృష్టి

## గురుకులాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు, చర్యలు



**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం, భద్రతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. గురుకుల విద్యార్థులకు విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వాటిని వేగంగా పరిష్కరించడంతో పాటు మెరుగైన పర్యవేక్షణ చేయాలని జిల్లా అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేసింది.

▸▸తరువాయి 2లో..

ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా

# ఎదగాలి

## హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20(నినాదం):**

గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు.

- సాంకేతిక విప్లవంలో ఇదో అంకం
- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో సీఎం రేవంత్ రెడ్డి

ఏసీబీ వలలో

# కోర్టు సిబ్బంది

- సర్టిఫైడ్ కాపీ ఇచ్చేందుకు లంచం డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన ముగ్గురు ఉద్యోగులు

2

సర్టిఫైడ్ కాపీ కోసం లంచం డిమాండ్ చేసిన కోర్టు సిబ్బందిని ఏసీబీ అధికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జిల్లా కేంద్రంలోని కోర్టులో లంచం తీసుకుంటుండగా ముగ్గురు ఉద్యోగులను వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు.

- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,



ట్రంప్ నిర్ణయాలపై

# ఆగ్రహం

ఇండో అమెరికన్లలో తీవ్ర అసంతృప్తి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై ఇండో`అమెరికన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు మింగుడు పడడం లేదు. ఇప్పటికే అమెరికాలో ఆ దేశస్తులు రోడ్డెకకి నిరసనలు తెలిపారు.

6 విదేశాలు

బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై

# దుమారం

మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్



బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎప్‌స్టిన్ ఎల క్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి.

భారత పౌరులకు వీసా సర్వీసుల

# పునరుద్ధరణ

బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం




ఇండియాతో సంబంధాల పునరుద్ధరణ దిశగా తారిఖ్ రెహ్మాన్ సారథ్యంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. భారతీయ పౌరులకు వీసా సర్వీసులను ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ శుక్రవారంనాడు పునరుద్ధరించింది. దీంతో రెండు నెలలుగా నిలిచిపోయిన వీసా సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి.

2

అన్వేష్‌ను ఇండియా

# రప్పించడమే లక్ష్యం

పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు పోరాడుతా

కరాటే కళ్యాణి స్పష్టీకరణ



అన్వేష్‌ను ఇండియా రప్పించడమే లక్ష్యం.. పాస్‌పోర్ట్ డిపోర్ట్ అయ్యేవరకు పోరాడుతానని కరాటే కళ్యాణి స్పష్టీకరించారు.

# కోర్టు మెట్లెక్కిన ఖని సిఐ

- వివరణకు టైం కావాలని వినతి
- వచ్చేనెల 2 వరకు గడువిచ్చిన న్యాయమూర్తి
- కొనసాగుతున్న వకీళ్ల విధుల భహిష్కరణ
- న్యాయసేవలకు దూరమౌతున్న కక్షీదారులు

**పూర్మశ్రీనివాస్, స్పెషల్ కరస్పాండెంట్ (నినాదం):**

న్యాయవాదులతో తలెత్తిన వివాదం విషయంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ఎట్టకేలకు కోర్టుమెట్లెక్కారు. బాధిత న్యాయవాది తిలక్ ఫిర్యాధు మేరకు స్థానిక కోర్టు రెండురోజుల క్రితం సమన్సు జారీచేయగా,ఆమేరకు శుక్రవారం కేసులో నిందితుడుగా ఉన్న స్థానిక వన్ టౌన్ సీఐ కోర్టుకు హాజరయ్యారు. వృత్తిపరమైన అత్యవసర విధుల రీత్యా వివరణ ఇచ్చేందుకు కొంత గడువు కావాలని సదరు సీఐ న్యాయమూర్తిని కోరినట్లు తెలిసింది.ఈ మేరకు ఆయనకు వచ్చేనెల 02 వరకు కోర్టు గడువు ఇచ్చినట్లు సమాచారం.




### న్యాయం కోసం న్యాయవాదుల పోరాటం...!

కాగా న్యాయాన్ని కాపాడే న్యాయవాదిపైనే ఖాకీలు దాడి చేయడం తీవ్ర సంచలనం సృష్టించింది.దీనిపై సమాధానం కోరేందుకు వెళ్లిన బార్ అసోసియేషన్ సభ్యులను సైతం సదరు సీఐ అవమానిస్తూ "న్యాయవాదులకేమైనా కొమ్ములున్నాయా?" అంటూ దూషించడం, ఆపై బెదిరింపులకు దిగడం పోలీసు వ్యవస్థ అహంకారానికి నిదర్శనంగా మారింది. న్యాయం కోసం పోరాడే వారినే అణగదొక్కే ఈ వ్యవహారంపై పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు లేకపోవడంతో, న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. ఖాకీ దౌర్జన్యంపై రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల ఐక్య పోరాటానికి పిలుపునిస్తూ తమ నిరసనను ఉధృతం చేస్తున్నారు.

### వకీళ్ల డిసైడ్ మెంట్.. సీఐకి నో వకాలత్

ఇలా ఉండగా సదరు సీఐపై నమోదైన ఈ కేసువిషయంలో 'ఖని' బార్ అసోసియేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ బార్ అసోసియేషన్ సభ్యులెవరూ ఆయన తరపున వకాలత్ వేయకూడదని డిసైడ్ చేసింది. తోటి న్యాయవాదికి,వారికీ జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ వీరి సహాయనిరాకరణ బాగస్వామ్యాన్ని సమీప ప్రాంతాల బార్ సభ్యులకూ పంచింది.ఇదే అన్యాయం రేపు మీకూ జరగొచ్చని గుర్తుచేస్తూ సీఐ కి న్యాయసాయం అందకుండా చేసింది. ఏది ఏమైనా చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులు,న్యాయాన్ని కాపాడాల్సిన వకీళ్లు తగువులాడటం,కోర్టు ముందు ముద్దాయిగా నిలబడటం జిల్లాలో జుగుప్సాకరంగా మారింది. వీరి తగువులాట కారణంగా కక్షీదారులు న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది.

# ఉపాధి వేశం.. సైబర్ మోసం

- లావోస్ ఉద్యోగాల పేరిట కుచ్చుటోపి
- ప్రధాన నిందితుడు అరెస్ట్




**జగిత్యాల ప్రతినిధి,ఫిబ్రవరి20(నినాదం):**

విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి యువకులను మోసగించి సైబర్ నేరాలకు బలవంతం చేసిన ప్రధాన నిందితుడు ఇస్లావత్ విజయేందర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.డిజి శిఖా గోయల్, జిల్లా ఎస్పీఅశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు ఈనెల 17న విజయేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అశోక్ కుమార్ వివరాలు వెల్లడించారు. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు నేపథ్యంలో విజయేందర్, అతని సహచరులు మీసాల రాజశేఖర్, దండుగుల కళ్యాణ్, శ్యామ్ రావు రాజశేఖర్, రాజు కలిసి విదేశాల్లో ఉద్యోగాల పేరుతో యువకులను నమ్మించి డబ్బులు వసూలు చేశారన్నారు. వారిని ముందుగా థాయిలాండ్‌కు పంపించి, అక్కడి నుంచి అక్రమంగా లావోస్కు తరలించి, వారి పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడేలా ఒత్తిడి చేసినట్లు తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఖాతాలు సృష్టించి విదేశాల్లో ఉన్న భారతీయులను లక్ష్యంగా చేసుకుని మోసాలు చేయించేవారని ఎస్పీ వివరించారు. ఒక్కో వ్యక్తిని తీసుకువెళ్లినందుకుగానూ నిందితుడికి సుమారు రూ.1.75 లక్షల వరకు కమీషన్ ఇస్తామని ప్రలోభపెట్టినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ వ్యవహారంలో పలువురు బాధితుల నుంచి డబ్బులు తీసుకుని విదేశాలకు పంపినట్లు తమ పోలీసులు గుర్తించినట్లు చెప్పారు. ప్రస్తుతం మరికొంత మంది నిందితుల కోసం అన్వేషణ కొనసాగుతోందన్నారు. విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద ఏజెంట్లను నమ్మవద్దని తెలంగాణ రాష్ట్ర పోలీస్ సూచించిందని ఆయన గుర్తుచేసారు. మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ సహాయ కేంద్రం లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు. సమావేశంలో సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ ఎం వెంకటరమణ,రూరల్ సీఐ సుధాకర్,ఎస్సై ఉమాసాగర్,ఆర్ ఎస్సై దినేష్ తదితరులు ఉన్నారు.




అధికారంలోకి వచ్చి 800 రోజులైనా

# హామీలకు దిక్కులేదు

- హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్
- వాస్తవాలకు దగ్గరగా నిధుల కేటాయింపు
- ఎన్నికల ముందు రాసిచ్చిన బాండ్ పేపర్ల గతేమయ్యింది
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,ఫిబ్రవరి20(నినాదం):**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలని బీఆరఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆరఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు.

2



## భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

2

- కంప్యూటింగ్ పరకరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన
- డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఎపి ప్రభుత్వం



# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి




2

**వాషింగ్టన్, నినాదం:**

అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# జుట్టు వత్తుగా పెరగాలంటే...!




ఉసిరి చేసే మేలు ఇంకేది కూడా చేయదు. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా.. జుట్టు సంరక్షణలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే, దీనిలో సి విటమిన్ ఉంటుంది.

ఇంకా దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, రసాయన సమ్మేళనాలు ఉంటాయి. ఉసిరితో జుట్టుకు అనేక లాభాలు ఉన్నాయి. రోజుకొక ఉసిరి తింటే జుట్టుకు బలంగా ఉంటుంది. ఉసిరికాయల జ్యూస్ చేసుకుని అమ్మాయిల డైట్ లో చేర్చుకుంటే జుట్టు వత్తుగా పెరుగుతుంది. అయితే, ఉదయాన్నే లేచి ఇప్పుడు చెప్పబోయే నేచురల్ టిప్స్ ను పాటించండి. జుట్టు రాలడం తగ్గడమే కాకుండా పెరుగుతుంది.

ఉసిరి పొడి 3 టేబుల్ స్పూన్లు, ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం తీసుకుని జుట్టుకు అప్లై చేయండి. అలాగే, దీనిని 40 నిముషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత తలస్నానం చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

ముందుగా కొబ్బరి నూనె తీసుకుని దానిలో ఉసిరి చుక్కలు వేసి మాడుకు బాగా పట్టించండి. నెలలో నాలుగు ఈ ఆయిల్ ను తలకు పట్టించి, తర్వాత రోజు ఉదయం తలస్నానం చేస్తే జుట్టు వత్తుగా పెరుగుతుంది.

# మీ అందాన్ని రెట్టింపు చేసే స్నాక్స్..!



అవని

అందంగా కనిపించాలని అమ్మాయిలు నానాతంటాలు పడుతుంటారు. చర్మాన్ని ఆరోగ్యంగా, మెరుస్తూ ఉంచేందుకు ఖరీదైన ఉత్పత్తులను ఆశ్రయిస్తుంటారు. మార్కెట్లో లభించే క్రీములు, మందులు, సౌందర్య సాధనాలు చర్మానికి తాత్కాలిక మెరుపును ఇస్తాయి. అయితే ఇవి అంత ప్రభావవంతంగా ఉండవు. కాబట్టి రసాయన ఉత్పత్తులపై ఎక్కువగా ఆధారపడటానికి బదులుగా యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, హైడ్రేషన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా మీ చర్మ కాంతి సహజంగానే పెంచుకోవచ్చు. కాబట్టి ఖరీదైన ఉత్పత్తులకు ఖర్చు చేసే బదులు సరైన ఆహార అలవాట్లు పాటించడం ద్వారా చర్మానికి ప్రతిరోజూ తగినంత పోషణ అందించవచ్చు..

**చర్మ కాంతిని పెంచడానికి ఏయే ఆహారాలు తీసుకోవాలి?**
**విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు**

విటమిన్ సి చర్మానికి అత్యంత శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లలో ఒకటి. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. పిగ్మెంటేషన్ తగ్గిస్తుంది. సూర్యుని వేడి నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. కాబట్టి నారింజ, కివి, బొప్పాయి, స్ట్రాబెర్రీలు, బేరి వంటి విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు రోజు వారీ ఆహారంలో భాగంగా చేర్చుకోండి.

**డ్రై ఫ్రూట్స్**
బాదం, వాల్‌నట్‌లు, అవిసె గింజలు, చియా గింజలు చర్మాన్ని మృదువుగా ఉంచడంలో, పొడిబారడాన్ని ఆరోగ్యంగా మార్చడంలో ప్రభావవంతంగా ఉంటాయి. ఎందుకంటే వాటిలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ డ్రై ఫ్రూట్స్ అవసరమైన పరిమాణంలో తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**చిలగడదుంప**
ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మాన్ని లోపలి నుంచి పోషిస్తాయి. చిలగడదుంపలను క్రమం తప్పకుండా తినడం వల్ల చర్మ కాంతి పెరుగుతుంది. ముడతలు తగ్గుతాయి.

**దానిమ్మ**
దానిమ్మ ఆరోగ్యానికి నిధి మాత్రమే కాదు, అందమైన చర్మాన్ని పొందడానికి రహస్యం కూడా. దానిమ్మను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ముడతలు, ఫైన్ లైన్స్ కూడా తగ్గుతాయి.



**బొప్పాయి**
బొప్పాయి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. కడుపును శుభ్రంగా ఉంచుతాయి. బొప్పాయి శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఇది చర్మంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది.

**ఆకుకూరలు**
పాలకూర, మెంతులు, బ్రోకలీ వంటి ఆకుకూరల్లో ఐరన్, ఫోలేట్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ముఖ్యంగా చర్మానికి సహజమైన మెరుపును ఇస్తాయి. కాబట్టి వీటిని తీసుకోవాలి.



హైడ్రేటింగ్ ఆహారాలు, పెరుగు దోసకాయలు, పుచ్చకాయలలో నీరు పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మాన్ని రోజంతా హైడ్రేట్‌గా ఉంచుతుంది. పెరుగు వంటి ప్రోబయోటిక్ ఆహారాలు పేగుతో సహా ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహిస్తాయి. ఇవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాతో కూడా పోరాడతాయి. చర్మ ప్రకాశాన్ని పెంచడంలో సహాయపడతాయి.

# కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా?

## ముందు తెలుసుకోవాల్సిన గోల్డెన్ రూల్స్!



**సరైన సన్నద్ధత లేకపోతే జిమ్ ప్రయాణం ఉత్సాహంగా సాగకపోగా, అనవసరమైన నొప్పులకు దారితీసే అవకాశం ఉంది. కొత్తగా జిమ్‌కు వెళ్లేవారు పాటించాల్సిన ముఖ్యమైన నియమాలేంటో చూద్దాం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం జిమ్‌లో చేరడం అనేది ఒక గొప్ప ముందడుగు. కానీ, జిమ్‌కు వెళ్లడం అంటే కేవలం అక్కడ ఉన్న మెషిన్లను వాడటం లేదా బరువులు ఎత్తడం మాత్రమే కాదు. బాడీ బిల్డింగ్ లేదా వెయిట్ లాస్ ప్రయాణం సజావుగా సాగాలంటే దానికి కొన్ని నియమాలు ఉన్నాయి. చాలామంది మొదటి రోజే ఉత్సాహంతో వెళ్ళి, రెండో రోజు ఒళ్లు నొప్పులతో మంచం పడతారు. అలా జరగకుండా ఉండాలంటే మీరు కొన్ని వస్తువులను, పద్ధతులను మీ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి.**

**సరైన దుస్తులు, బూట్లు..**

చాలామంది వ్యాయామం అలవాటు అయ్యే వరకు ఏదో ఒక పాత బూట్లు లేదా బిగుతుగా ఉండే సాధారణ దుస్తులతో మేనేజ్ చేద్దామనుకుంటారు. కానీ ఇది సరైన పద్ధతి కాదు. నాసిరకం బూట్లు వాడటం వల్ల పాదాల నొప్పి మాత్రమే కాకుండా, మోకాళ్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వర్కవుట్ చేసేటప్పుడు పాదాలకు సరైన గ్రిప్ ఇచ్చే స్పోర్ట్స్ షూస్ తప్పనిసరి. అలాగే గాలి ఆడని దుస్తులు ధరిస్తే శరీరం త్వరగా వేడెక్కి, విపరీతమైన చెమట వల్ల మీరు త్వరగా అలసిపోతారు. కాబట్టి, శరీరానికి సౌకర్యంగా ఉండే ట్రాక్ సూట్లు ఎంచుకోవడం వల్ల మీ ఉత్సాహం రెట్టింపవుతుంది.

వ్యాయామం చేసేటప్పుడు శరీరం చెమట రూపంలో ద్రవాలను కోల్పోతుంది. దీనివల్ల బాడీ డీహైడ్రేషన్ బారిన పడి కళ్లు తిరగడం, విపరీతమైన నీరసం వచ్చే అవకాశం ఉంది. అందుకే ఎప్పుడూ ఒక వాటర్ బాటిల్‌ను వెంట ఉంచుకోండి. వర్కవుట్ మధ్యలో దాహం వేసినప్పుడు ఒకేసారి లీటర్ల కొద్దీ నీరు తాగకుండా, చిన్న చిన్న గుటకలు వేస్తూ ఉండాలి. ఇది మీ గుండె వేగాన్ని అదుపులో ఉంచి, మీరు ఎక్కువ సేపు వ్యాయామం చేసేలా సహకరిస్తుంది.

జిమ్‌లోకి వెళ్లగానే నేరుగా హెవీ వెయిట్స్ ఎత్తడం వంటివి చేయకూడదు. మీరు చేసే వ్యాయామం ఏదైనా సరే, దానికి ముందు శరీరాన్ని సిద్ధం చేయడానికి వార్మ్‌అప్ తప్పనిసరి. మొత్తం వ్యాయామ సమయంలో పావు వంతు సమయాన్ని దీనికే కేటాయించాలి. ఇది కండరాలను ఫ్లెక్సిబుల్‌గా మారుస్తుంది. ఇక ఒంటిని సాగదీసే స్ట్రెచింగ్ వ్యాయామాలను వర్కవుట్ చివర్లో చేయడం వల్ల మరుసటి రోజు ఒళ్లు నొప్పులు రాకుండా ఉంటాయి. ఫిట్‌నెస్ అనేది ఒక్క రోజులో వచ్చేది కాదు. దానికి క్రమశిక్షణ, ఓపిక చాలా అవసరం. సరైన ఆహారం తీసుకుంటూ, పైన చెప్పిన జాగ్రత్తలు పాటిస్తే మీ జిమ్ ప్రయాణం ఆహ్లాదకరంగా సాగుతుంది. ఫలితాల కోసం తొందరపడకుండా ప్రతిరోజూ చిన్న మార్పులను ఆస్వాదించండి.

# కూల్ డ్రింక్స్ తాగితే ఆ సమస్యలు తగ్గిపోతాయా..?

నేటి ఉరుకుల పరుగుల జీవితం, జంక్ ఫుడ్ పుణ్యమా అని ప్రతి ఇంట్లో గ్యాస్, అసిడిటీ కామన్ అయిపోయాయి. కడుపు ఉబ్బరంగా అనిపించగానే చాలామంది చేసే మొదటి పని..



వెంటనే ఒక కూల్ డ్రింక్ బాటిల్ కొని గటగటా తాగేయడం. తాగిన కాసేపటికే ఒక పెద్ద త్రేనుపు రాగానే అబ్బా.. గ్యాస్ పోయింది, హాయిగా ఉంది అని ఫీల్ అయిపోతారు. కానీ అక్కడే అసలు ప్రమాదం దాగి ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీకు వచ్చే ఆ త్రేనుపు కడుపులో ఉన్న గ్యాస్ అనుకుంటే పొరపాటే. నిజానికి సాఫ్ట్ డ్రింక్స్‌లో ఉండే కార్బన్ డయాక్సైడ్ వాయువు త్రేనుపు రూపంలో బయటకు వస్తుంది తప్ప.. మీ కడుపులోని సమస్య తగ్గదు. పైగా ఇది తాత్కాలికంగా ఉపశమనం ఇచ్చినట్లు అనిపించినా, దీర్ఘకాలంలో కడుపులో ఒత్తిడిని పెంచి యాసిడ్ రిఫ్లక్స్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తుంది.

**సాఫ్ట్ డ్రింక్స్ ఎందుకు డేంజర్?**
గ్యాస్ట్రోఎంటరాలజిస్టుల ప్రకారం.. ఈ డ్రింక్స్ తాగడం వల్ల కడుపు లోపల కొన్ని మార్పులు జరుగుతాయి. గ్యాస్ బుడగలు కడుపులో ఒత్తిడిని పెంచి, యాసిడ్ గొంతులోకి వచ్చేలా చేస్తాయి. వీటిలో ఉండే అత్యధిక చక్కెర కాలేయానికి శత్రువు. ఇది ఫ్యాటీ లివర్ సమస్యకు ప్రధాన కారణం. ఇవి స్వతహాగా ఆమ్ల గుణాన్ని కలిగి ఉండి, కడుపులోని సహజ జీర్ణ ప్రక్రియను దెబ్బతీస్తాయి.


**మరి పరిష్కారం ఏంటి?**
అసిడిటీగా ఉన్నప్పుడు కృత్రిమ డ్రింక్స్ జోలికి వెళ్లకుండా మన వంటింట్లో ఉండే ఈ సహజ ప్రత్యామ్నాయాలను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

**అల్లం నీరు:** ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది.
**చల్లని పాలు:** తక్కువ కొవ్వు ఉన్న చల్లని పాలు తాగితే కడుపులోని యాసిడ్ తటస్థీకరించబడుతుంది.
**జీలకర్ర లేదా సోంపు నీరు:**
గ్యాస్ సమస్యకు ఇవి శాశ్వత, సురక్షితమైన పరిష్కారాలు.
**హెర్బల్ టీ:** ఇది కడుపులోని మంటను తగ్గించి చల్లబరుస్తుంది

అతి తక్కువ పెట్టుబడి..

# నెలకు రూ.60 వేల ఆదాయం!

## యువత కోసం సూపర్ బిజినెస్




రూ.50 వేల పెట్టుబడితో యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి కొత్త తరహా వ్యాపార అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా డిజిటల్ యుగంలో ఉద్యోగాల కోసం పోటీ పెరుగుతుండటంతో ూా× ఆధారిత రెజ్యూమే అండ్ డిజిటల్ ప్రొఫైల్ సేవలు మంచి వ్యాపార అవకాశంగా మారుతున్నాయి.తక్కువ పెట్టుబడితో ప్రారంభించగల ఈ సేవలు ప్రస్తుతం విద్యార్థులు, ఉద్యోగార్థులలో మంచి డిమాండ్ పొందుతున్నాయి.

ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రొఫెషనల్ రెజ్యూమే, ూు-ఫ్రెండ్లీ జు, ాఱఅనెవస×అ ప్రొఫైల్ వంటి అంశాలు కీలకంగా మారాయి. అయితే వీటిని సరిగ్గా తయారు చేయడం చాలా మందికి రాకపోవడం యువతకు వ్యాపార అవకాశంగా మారింది. I టూల్స్, డిజైన్ ప్లాట్‌ఫారమ్‌ల సహాయంతో వేగంగా, నాణ్యమైన రెజ్యూమేలు తయారు చేసి సేవలుగా అందించవచ్చు. ఈ వ్యాపారం ప్రారంభించడానికి సుమారు రూ.50 వేల పెట్టుబడి సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ల్యాప్‌టాప్, ఝుఅఝు లేదా ఇతర ూా× టూల్స్ సబ్‌స్క్రిప్షన్, చిన్న వెబ్‌సైట్, సోషల్ మీడియా ప్రమోషన్ ప్రధాన ఖర్చులు. ఇంటి నుంచే ఈ వ్యాపారాన్ని నిర్వహించుకోవడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.

ఆదాయం పరంగా చూస్తే, ఒక్క రెజ్యూమేకు రూ.300 నుంచి రూ.1,000 వరకు వసూలు చేసే అవకాశం ఉంది. రోజుకు 2-3 ఆర్డర్లు వచ్చినా నెలకు రూ.30 వేల నుంచి రూ.60 వేల వరకు సంపాదించే అవకాశముందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. డిజిటల్ నైపుణ్యాలు ఉన్న యువతకు ఇది తక్కువ రిస్క్, అధిక డిమాండ్ కలిగిన వ్యాపారంగా నిపుణులు సూచిస్తున్నారు. సరైన మార్కెటింగ్, నాణ్యమైన సేవలతో ఈ చిన్న ప్రయత్నం పెద్ద ఆదాయ వనరుగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు.


# ఏఐ వాడకపోతే.. ప్రమోషన్లు కట్

## యాక్సెంచర్ వార్నింగ్




కృత్రిమమేధతో కంపెనీల్లో పని సంస్కృతి మారుతోంది. తమ సిబ్బంది ఏఐను అందిపుచ్చుకొని, మెరుగైన పనితీరు చూపించాలని సంస్థలు కోరుకుంటున్నాయి. తాజాగా యాక్సెంచర్ చేసిన వార్నింగ్ ఆ తరహాలోనిదే. సీనియర్ ఉద్యోగులు ఏఐ టూల్స్‌ను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఈ టెక్ సంస్థ సూచించింది. వాటి వినియోగం ఆధారంగానే లీడర్‌షిప్ రోల్స్ అందుకుంటారని, లేకపోతే ప్రమోషన్లు ఉండవని సంకేతాలు ఇచ్చింది. ఈ మేరకు సీనియర్ మేనేజర్లు, అసోసియేట్ డైరెక్టర్లకు కంపెనీ మెయిల్ చేసిందని మీడియా కథనాలు వెల్లడించాయి.

కొంతకాలంగా యాక్సెంచర్ కృత్రిమ మేధ (ూా×)పై ప్రధానంగా దృష్టిసారించింది. ఏఐతో రీస్కిల్ చేయడం సాధ్యంకాని ఉద్యోగాలను తొలగించింది. 11వేల మందికి లేఆఫ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. ఇదిలా ఉంటే.. కంపెనీ ఏఐ ప్రణాళికలకు సిద్ధంగా లేనివారు.. స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయొచ్చని గూగుల్ ఇప్పటికే తన ఉద్యోగులకు సూచించిన సంగతి తెలిసిందే. వారికి స్వచ్ఛంద నిష్క్రమణ ప్యాకేజీని ఆఫర్ చేసింది. మరోవైపు.. ఈ స్వచ్ఛంద నిష్క్రమణ అనేది గూగుల్ (+శీశీస్త్రశ్రీవ)కే పరిమితం కాలేదు. ఇతర టెక్ సంస్థలు అమెజాన్, మెటా, మైక్రోసాఫ్ట్ ఇలాంటి ప్యాకేజీలను ప్రవేశపెట్టాయి. ఏఐని అందిపుచ్చుకునే విషయంలో మైక్రోసాఫ్ట్ తన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు అల్టిమేటం ఇచ్చినట్లు కథనాలు వెలువడ్డాయి.





# 6 నెలల గరిష్ఠానికి క్రూడ్ ఆయిల్ ధరలు..!

## పెరుగుదలకు కారణాలు ఇవే!

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు దాదాపు ఆరు నెలల గరిష్ఠ స్థాయికి పెరిగాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది.

సరఫరా అంతరాయాల గురించి పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉన్నారు. ఫిబ్రవరి 20న, వీజిఖలో మార్చి గడువు ముగిసిన ముడి చమురు ధర ప్రారంభ లాభం తర్వాత బ్యారెల్‌కు దాదాపు రూ.6,050 వద్ద స్థిరంగా ట్రేడవుతోంది. ఇంతలో ప్రపంచ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు 71.99 డాలర్లకి చేరుకుంది, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (ఔ×) దాదాపు 67.05 డాలర్లకి చేరుకుంది. ఈ వారం బ్రెంట్ దాదాపు 6 శాతం, ఔ× 5 శాతం కంటే ఎక్కువ లాభపడింది.

1015 రోజుల్లోగా అణు ఒప్పందంపై చర్చలు జరపాలని ఇరాన్ పై ఒత్తిడి తెస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన అల్టిమేటం ఈ పెరుగుదలకు ప్రధాన కారణం. మధ్యప్రాచ్యంలో అమెరికా తన సైనిక ఉనికిని కూడా పెంచింది, ఇది దీర్ఘకాలిక సంఘర్షణకు అవకాశం పెంచింది. అదనంగా హోర్ముజ్ జలసంధిలో ఇరాన్, రష్యా సంయుక్త నావికా విన్యాసాలు, నిలిచిపోయిన అణు చర్చలు రిస్క్ ప్రీమియంలను పెంచాయి. ఈ సముద్ర మార్గం ప్రపంచంలోని చమురు సరఫరాలో దాదాపు 20 శాతానికి కీలకమైనది. ఇంతలో



నిలిచిపోయిన రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలు సరఫరా అంతరాయాల గురించి కూడా ఆందోళనలను లేవనెత్తుతున్నాయి.

అమెరికా, చైనాలలో ముడి చమురు నిల్వలు తగ్గుముఖం పడుతుండటంతో మార్కెట్ బిగుతుగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు, అయితే ూూజుజు ఉత్పత్తిని పెంచాలని యోచిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. అయినప్పటికీ భౌగోళిక రాజకీయ నష్టాలు ధరలకు మద్దతు ఇస్తున్నాయి. ూావీజూ సెక్యూరిటీస్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఔ× 55 డాలర్ల నుండి బలమైన రికవరీని సాధించింది. ప్రస్తుతం మార్కెట్ బుల్లిష్ ట్రెండ్‌లో ఉంది, కానీ అస్థిరత కొనసాగవచ్చు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, తాగునీటి సరఫరా తదితర మౌలిక సమస్యలను ,ప్రజల ఇబ్బందులను సవివరంగా వివరించగా వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత పై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కులను హనుమంత రెడ్డి కార్యాలయ వర్గాలు ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి. లక్ష్మా రెడ్డి, రషీద్, సిద్దనోల్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్ర

### ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ ఈటెల



**అల్వాల్, ఫిబ్రవరి 20 (నినాదం):** అల్వాల్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా,ముఖ్య వక్త గా జాతీయ సాహిత్య పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మవుడూరు సూర్యనారాయణ మూర్తి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కానాజీ గూడ శోభా గార్డెన్ నుండి ఓల్డ్ అల్వాల్ ఐజీ స్టాచ్యూ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్,జై శివాజీ నినాదాలతో అల్వాల్ పట్టణం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా లేబర్ అడ్డా దగ్గర ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై మాట్లాడారు. శివాజీ మహారాజ్ దేశానికి చేసిన త్యాగాలు మరువలేనివి అని.దేశం కోసం ధర్మం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,వారి అడుగు జాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, మల్లికార్జున గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, అజిత్ సాయి, ఉదయ్ ప్రకాష్, మోయి సుజాత, కర్ణ శ్రీ, పద్మిని, సుజాత, పెద్ద సంఖ్యలో అల్వాల్ సర్కిల్ 5 బిజెపి శ్రేణులు,హిందూ బంధువులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్వతాధిరోహకుడికి ఎమ్మెల్యే అభినందలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బౌరంపేట్ కు చెందిన యువకుడు, పర్వతాధిరోహకుడి పల్పునూరి తులసీ రెడ్డి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఈ సంవత్సరం ఏప్రిల్ లో చేపట్టనున్న ఎవరెస్ట్ శిఖర అధిరోహణ వివరాలు తెలుపగా ఎమ్మెల్యే పల్పునూరి తులసీరెడ్డిని అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యున్నత శిక్షణ పొందుతూ పర్వతాధిరోహణలో ఎన్నో విజయాలు సాధించిన తులసి రెడ్డి రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి కుత్బుల్లాపూర్ కు మరింత పేరు తేవాలన్నారు. పర్వతాధిరోహణలో మంచి పేరు గడుస్తున్న తులసి రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌యూబీ పనులపై జాయింట్ ఇన్స్పెక్షన్

### త్వరితగతిన పనులు పూర్తి చేయాలి
### ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి 20(నినాదం):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి రైల్వే, రెవెన్యూ, జలమండలి, విద్యుత్తు, ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలిసి అల్వాల్ బిహెచ్ఇఎల్ కాలనీ బిపి-04 రైల్వే గేటు వద్ద ప్రతిపాదిత రైల్వే అండర్ బ్రిడ్జ్ ఆర్ యు బి మరియు బిపి-05 వెంకటాపురం వద్ద ప్రతిపాదిత ఆర్‌యుబి నిర్మాణ పనులపై ఎమ్మెల్యే జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో సమగ్రంగా చర్చించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఆర్‌యుబి నిర్మాణాలను పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ యు బి ల నిర్మాణం పూర్తయ్యే సరికి మల్కాజ్‌గిరి రైల్వే చక్రబంధం నుంచి పూర్తిగా విముక్తి పొందుతూ, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే మూడేళ్లలో “గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి”గా తీర్చిదిద్దడం లక్ష్యమని, ఈ దిశగా కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో అల్వాల్ హైటెన్షన్ లైన్ డబుల్ రోడ్డు పనులను కూడా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. వి.బి.ఆర్ గార్డెన్స్ నుండి ఎస్.ఎన్. రెడ్డి ఎన్‌క్లేవ్ వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవుతో రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఈ డబుల్ లైన్ రోడ్, కొంపల్లి నేషనల్ హైవే--44తో అనుసంధానం అవుతూ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాన్ని కలుగుతుందన్నారు. ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి పనులు వేగవంతం అయ్యేలా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ వేణుగోపాల్, సుధాకర్ బ్రహ్మానందరావు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆర్డీఓ శ్యాంప్రకాష్, అల్వాల్ ఎమ్మార్వో రాములు, అల్వాల్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు, జలమండలి మేనేజర్ సునీల్ కుమార్, డీజీఎం రాజు, వెంకటేశ్వర్లు, సృజై, కృష్ణమాచారి, టి.ఎస్.ఎస్.సి.డి.పి.ఎల్ డి.ఈ. సుబ్బారెడ్డి, ఏ.డి.ఈ రామాచారి, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఈ.ఈ. రోహిణి, డి.ఈ. రేణుక, అల్వాల్ మున్సిపల్ ఇంజనీర్లు ఈ.ఈ. వెంకటేశ్వర్లు, డి. ప్రశాంతి, ఏ.ఈలు రవళి, అరుణ్, మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి, శ్రీనివాస్ రెడ్డి, సవిత అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శ్రీధర్ గౌడ్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, అరుణ్ రావు, అరవింద్, శరణగిరి, సురేష్, పవన్ , మహేష్, రమేష్, తదితరులు, అలాగే స్థానిక కాలనీవాసులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం





### తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ సంక్షేమ పాలన
### జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్

**జవహర్‌నగర్, ఫిబ్రవరి 20 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ సంక్షేమ పాలన మొదలైందని పేదల కళ్ళల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ స్వర్ణయుగలంలా మారుతుందని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కీసర సర్కిల్ జోహార్ నగర్ జవహర్ నగర్ మల్లికార్జున యాదవ సంఘం కాలనీలో నూతనంగా నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్ళను జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళలను మంజూరు చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ , సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో జవహర్ నగర్ లో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ళు వచ్చాయని, లబ్ధిదారులు ఇళ్ళు పూర్తయినందుకు సంతోషంగా ఉన్నారని అన్నారు. తెలంగాణలో అత్యధికంగా కార్పొరేషన్, మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుందంటే ప్రజా పాలనకు ప్రజలు జై కొట్టారని పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, సతీష్ గౌడ్, బల్లి శ్రీనివాస్, యాదగిరియాదవ్, వినయ్ కుమార్, అజయ్, సాయికృష్ణ, పద్మారావు, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠదామానికి 3.20 ఎకరాలు కేటాయించాలి

### అడిషనల్ కలెక్టర్‌కు ఆకుల సతీష్ టీం వినతి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ సర్కిల్లో హిందూ వైకుంఠధామం నిర్మాణం కోసం 3.20 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఆకుల సతీష్ బృందం వినతిపత్రం అందజేశారు. గతంలో అధికారులు ఇచ్చిన జీవో ప్రకారం 3.20 ఎకరాలను సర్వే నెంబర్ 186, 346 నుండి సర్వే చేసి కేటాయించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. హిందూ వైకుంఠధామం కోసం కేటాయించిన స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి రక్షించడమే కాకుండా మౌలిక వసతులు కల్పన కోసం కావలసిన నిధులు మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. 48 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి ప్రణీత్ కన్స్ట్రక్షన్ కలుపుకొని ఫెన్సింగ్ వేయడమే కాకుండా, నేలను చదును చేసి నిర్మాణ పనులు చేయడంపై తక్షణమే చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడాలని మేడ్చల్ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో హిందూ వైకుంఠధామం స్థాపన కోసం 2017లో సర్వే నెంబర్ 186లో 10 ఎకరాలు కేటాయించినట్లు ప్రకటించబడింది. అనంతరం 2020లో సర్వే నెంబర్ 186/4లో 3.20 ఎకరాలు కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులు( ఎల్ ఆర్ నెంబర్ బి /129/2020)జారీ చేయబడినప్పటికీ, ఇప్పటి వరకు భూమి పూర్తిగా అన్యాక్రాంతం చేసి అభివృద్ధి పనులు ప్రారంభించలేదు. నిజాం పేట్ సర్కిల్ పరిధిలో మూడు లక్షలకు పైగా హిందూ జనాభా ఉన్నప్పటికీ, వైకుంఠధామం కోసం వాగ్దానం చేసిన 3 ఎకరాలు 20 గుంటల ప్రభుత్వ భూమి ఇప్పటికీ కేటాయించకపోవడం బాధాకరం అన్నారు.

**ప్రభుత్వ సీలింగ్ భూమిని స్వాధీనం చేసుకోవాలి.. ఆకుల సతీష్**

మెడ్చల్ జిల్లా దుండిగల్ గ్రామ పరిధిలో 48.8 ఎకరాల భూమిని ప్రణీత్ కన్స్ట్రక్షన్ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించి చదును చేయడంతో పాటు కిర్బీ షీట్లతో ఫెన్సింగ్ వేసి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపడుతోంది. ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదు. అక్రమంగా వెంచర్ పేరిట ప్రజలకు అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం. అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి, ప్రణీత్ కన్స్ట్రక్షన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి, 48.8 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేసి రక్షించడంతో పాటు ప్రజా అవసరాలకు వినియోగించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## శత శాతం ఉత్తీర్ణత సాధించాలి





### • కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం, ఫిబ్రవరి 20(నినాదం):** పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. కోల్చారం మండలం పోతానశెట్టిపల్లి గ్రామంలోనీ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులను ఏ విధంగా చదవాలి ,మంచి మార్కులు ఎలా స్కోర్ చేయాలో మెళకువలు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు బట్టి పద్ధతికి స్వస్తి పలికి,విషయ సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. తూచా తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు టీవీ, ఫోను ,సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలన్నారు. ఇష్టం తో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 20( నినాదం):** ఛత్రపతి శివాజీ 396 వ జయంతి సందర్భంగా శ్రీ రామ యువసేన గ్రూపు సభ్యుల ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ రాజే భోంస్లే (ఫిబ్రవరి 19, 1627, ఏప్రిల్ 3, 1680) పశ్చిమ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడన్నారు. తెలుగు సంవత్సరం,1674 సంవత్సరం, హిందూ నెల జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి నాడు ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన తరువాత హిందూ సామ్రాజ్య దివాస్ జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిల్లు యాదవ్, సంతోష్ గౌడ్, అనిల్ చారి, సాయబు, చిన్నయ్య, అలీ శ్రీనాథ్, గణేష్ గౌడ్, రాహుల్, సుంకోజు తరుణ్ తేజ, మహేష్, బండిరాల సాయి, బండిరాల శ్రీనివాస్, కేతావత్ రతన్ సింగ్, కేతావత్ సాయి చరణ్, జంగిలి శివకుమార్, మురారి, తదితరులు పాల్గొన్నారు.


## కీసరగుట్ట హుండీ ఆదాయం లెక్కింపు



**కీసర, ఫిబ్రవరి 20, (నినాదం):** కీసర, కీసరగుట్టలో ఆరు రోజుల పాటు జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులు స్వామి వారికి కానుకలుగా సమర్పించిన హుండీ ఆదాయాన్ని దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు. ఉండి ద్వారా 92,70,762 ఆదాయం వచ్చిందని చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ, ఈవో సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది 20,801ఆదాయం పెరిగిందన్నారు. హుండీ లెక్కింపులో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో ఉన్న చీడపురుగులను వెలెయ్యాలి

### ఆర్యవైశ్య మహిళలపై ఆరోపణలు చేస్తే ఊరుకోం
### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత హెచ్చరిక



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20(నినాదం):** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీనీ అభాసు పాలు చేస్తూ పార్టీకి విరుద్ధంగా పనిచేసే చీడపురుగులను పార్టీ నుంచి బహిష్కరించాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె వనపర్తిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయాల్లోకి అరుదుగా వస్తారని, జనరల్ స్థానాల్లో ఆర్యవైశ్య మహిళ మున్సిపాలిటీ చైర్మన్ పదవి వస్తే వక్రబుద్ధి ఉన్న కొందరికి గీట్టకపోవడంతో రాద్ధాంతం చేస్తున్నారన్నారు. 38 ఏళ్లుగా సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న ఏ ఒక్కరోజు పార్టీలైన్ తప్ప లేదని అన్నారు. రాష్ట్రంలోనే 2014 మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కడ టిడిపి పార్టీకి మున్సిపల్ పీఠం దక్కలేదని, చీర్ల చందర్ అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుండా టిడిపికి ఓటు వేసిన నీచమైన చరిత్ర ఆయనకుందన్నారు. ఆర్యవైశ్యులు ఎవ్వరి వద్దకు వెళ్లారు..ఎవరిని దూషించారు..సామాజికంగా, ఆర్థికంగా తోడ్పాటుగా ఉంటూ ఎవరికైనా అండగా నిలబడతారన్నారు. ఆకలిగా ఉన్న వాళ్లకు అన్నం పెడతాం..ఆర్యవైశ్య జోలికొస్తే సున్నం పెడతామని ఆమె హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో చీర్ల చందర్ లాంటి దుర్మార్గులు ఉండడం వల్ల కాంగ్రెస్ పార్టీ అప్రతిష్ఠ పాలవుతుందన్నారు. ఆర్యవైశ్యులపై సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్, చందర్ చేసిన ఆరోపణలు, విమర్శలకు బేషరతుగా ఆర్యవైశ్య సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. చీర్ల చందర్ కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు నిబద్ధతగా పనిచేసే పనుల కన్నా అభాసు పాలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. చీర్ల చందర్ ఆర్యవైశ్య మహిళపై, ఆర్యవైశ్యులు చేస్తున్న వ్యాపారాలపై అవహేళన చేస్తున్న తీరుపై టీపీసీసీ అధ్యక్షుడికి ఫిర్యాదు చేస్తానన్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డి లు చీర్ల చందర్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు శ్యాంసుందర్, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్ గౌడ్, జానకి రాములు, ఆర్యవైశ్య సంఘం మహిళలు, పలువురు ఉన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్



**దుబ్బాక, ఫిబ్రవరి 20(నినాదం):** వేసవి కాలం సమీపిస్తున్న వేల ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ అడిగి తెలుసుకున్నారు..సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామం లో కూలీలు చేస్తున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు బిల్లులు సకాలంలో పడుతున్నాయ అని అడిగారు. వేసవి కాలంలో పని ప్రదేశంలో నీటి సౌకర్యం కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ అంతయ్యకు సూచించారు . ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలని, ప్రతి ఒక్కరు లేబర్ కార్డు అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ వార్డ్ మెంబెర్లు రమేష్ రెడ్డి,కనకయ్య, ముదిరాజ్ సంఘము అధ్యక్షులు జోరభోంతలా ప్రభాకర్, కడతాల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శివాజీ చత్రపతి శివాజీ ధర్మ పరిరక్షణ పట్ల

## నిబద్ధత తరతరాలకు స్ఫూర్తిదాయకం

### మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 20( నినాదం):** చత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, పరిపాలన నైపుణ్యం, ధర్మ పరిరక్షణ పట్ల నిబద్ధత తరతరాలకు స్ఫూర్తిదాయకమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చత్రపతి శివాజీ 396వ జయంతి సందర్భంగా ఆదిదేవ్ అసోసియేషన్, హిందూ వాహిని టీమ్ ఆధ్వర్యంలో ఆర్ కే పురంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి తో కలిసి, పాల్గొని శివాజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడు తూ హిందూ సామ్రాజ్య స్థాపకుడు, అపారవిరత్వం ధైర్యానికి ప్రతీక అని మహా నేత చత్రపతి శివాజీ మహారాజ్ చేసిన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో నేరేడ్‌మెట్, యాప్రాల్ పార్టీ నాయకులు, స్థానిక కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

### దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కనకదుర్గమ్మ దివ్య దేవాలయంలో ద్వారశక్తి అమ్మవారు,వారాహి అమ్మవారు, మహాలక్ష్మి అమ్మవారు, సరస్వతి దేవి అమ్మవారు, శ్రీ ఉమామహేశ్వర స్వామి వార్ల విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి సతీమణి పద్మమ్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య నిష్టగరి స్తులతో ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అయినోలు సత్యన్నారాయణ చార్యులు, ఉపార్చకులు శాండిలియా, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన స్వాములచే అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా భారీగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు. అనంతరం మహా అన్నప్రసాదాన్ని అందరూ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డేవిడ్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ సూరారం డివిజన్ సీనియర్ నాయకులు డేవిడ్ జన్మదిన వేడుకలను డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. షాపూర్ నగర్ లోని పుప్పాల భాస్కర్ కార్యాలయంలో డేవిడ్ తో కేక్ కట్ చేపించి శాలువ తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు ముకుంద రావు, రవి, శేఖర్, రాకేష్ , శివ, సాయి, వినయ్, చంటి పాల్గొన్నారు.

## సామాన్యుడికి పట్టం కట్టిన 20వ వార్డు ప్రజలు

**గుర్రం కావ్య పరుశురాం లను ఆశీర్వదించిన చైర్మన్ ప్రశాంత్**



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన గుర్రం కావ్య పరశురాం ను మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేసిన గుర్రం కావ్య పరశురాం లను అభినందించిన మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, సామాన్య కుటుంబం నుండి అంచలంచెలుగా ఎదిగి నేడు ప్రజల మద్దతుతో కౌన్సిలర్ గా గెలవడం మామూలు విషయం కాదని ఇది వారి నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం ఆ దంపతులను శాలువాతో సత్కరించి అభినందించారు.

**ప్రజల ఆశీర్వాదమే మాకు కొండంత అండ... గుర్రం కావ్య పరశురాం**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో మేము గెలుపొందామని వారి అండదండలే మాకు శ్రీరామరక్ష అని బిజెపి అభ్యర్థి 20వ వార్డు కౌన్సిలర్ గుర్రం కావ్య పరశురాం అన్నారు. శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజల రుణాన్ని అభివృద్ధి రూపంలో తీర్చుకుంటామని వారు తెలిపారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన మాకు ఆశీర్వదించి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని వారు పేర్కొన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటా మని అండగా ఉంటూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని వారు తెలిపారు.

## వెన్నెముక శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

**అత్యాధునిక పద్ధతులతో వైకల్య సవరణ**

**ఆర్థోపెడిక్, స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ**



**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం) :** వెన్నెముక సమస్యలు, వైకల్యాల సవరణలో అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ సాంకేతికతతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని ప్రముఖ స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ తెలిపారు. శుక్రవారం నగరంలోని యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన ఆయన, సింగపూర్‌లోని ఎన్ యూహెచ్ఎస్ వంటి అంతర్జాతీయ సంస్థల్లో శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. స్కోలియోసిస్ (వెన్నెముక వంకర) వంటి సంక్లిష్ట సమస్యలకు భారతదేశంలో అతికొద్ది మంది మాత్రమే చేసే వెర్టిబ్రల్ బాడీ టెదరింగ్ (వీబీటీ), యాంటీరియర్ స్కోలియోసిస్ కరెక్షన్ ఏఎస్ సీ) వంటి శస్త్రచికిత్సలను తాము విజయవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. 3ఐ ఇమేజింగ్, ఏఐ , ఆధారిత ప్లానింగ్ ద్వారా వెన్నెముక సహజ కదలికలు దెబ్బతినకుండా 70 శాతానికి పైగా వంకరను సరిచేయవచ్చని తెలిపారు. తక్కువ కోత. చిన్న వెంట్రుక లాంటి రంధ్రం చెసి ఆపరేషన్ చేస్తామని, దీనితో రోగి త్వరితగతిన కోలుకునే అవకాశం. ఉంది అన్నారు. యూనిపోర్టల్ ఎండోస్కోపిక్ సిస్టమ్స్ ద్వారా వేలిముద్ర పరిమాణంలో ఉండే చిన్న కోతతోనే డిస్క్ సమస్యలు, నరాలు నొక్కబడటం వంటి వ్యాధులకు చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఈ పద్ధతిలో రక్తస్రావం 90 శాతం వరకు తగ్గుతుందని, ఇన్ఫెక్షన్ల భయం ఉండదని పేర్కొన్నారు. దీనివల్ల రోగులు శస్త్రచికిత్స జరిగిన రోజే డిశ్చార్జి అయ్యి, కొద్ది వారాల్లోనే సాధారణ పనుల్లో చేరవచ్చని వివరించారు. గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం వెన్నెముక కణితులు , తీవ్ర గాయాలకు న్యూరో మానిటరింగ్ పద్ధతిలో అత్యంత భద్రంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. రోగుల జీవన నాణ్యతను పెంచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధులు సింహరాజు శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తూ ఎన్నికలకా?

**42శాతం బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి**

**రిజర్వేషన్ లేకుండా ఎన్నికలు నిర్వహించడం సరికాదు.**

**బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా**

**ఉమ్మడి జిల్లా ఆధ్యక్షులు ఆది మల్లేశం పటేల్,**


**యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్..**




**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపీ శ్రీ ఆర్ కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా అరుణ్ కుమార్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ముట్టడి, ధర్నా నిరసన కార్యక్రమాన్ని బీసీ సంఘాల నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్,బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాబోవు ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను 42% బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీల రిజర్వేషన్లు 42శాతం పెంచుతాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని విస్మరించి గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అయినప్పటికీ కూడా బీసీ వాదం బలంగా ఉన్నందున గ్రామపంచాయతీ ఎన్నికల్లో, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీలు సత్తా చాటారు. అత్యధికంగా బీసీలు గ్రామ సర్పంచ్ లుగా, మున్సిపల్ కార్పొరేటర్ లుగా కౌన్సిలర్ లుగా గెలుపొందడం జరిగింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాధవరెడ్డినీ మున్సిపల్ ఎన్నికల్లో నిలబెట్టినప్పుడు బీసీలు అంతా కలిసి చిత్తుగా ఓడించారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాబోయే ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసి ఎన్నికల్లోకి వెళ్లాలని బీసీ సంఘా లు,కుల సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి. తెలంగాణ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే,సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కడమే అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వశీ రిజర్వేషన్లు పెంచకుండా ఉన్న రిజర్వేషన్లు తగ్గిస్తూ ఎన్నికలు నిర్వహిస్తే మాత్రం రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, కళాకారులు అందర్నీ కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాడుతామని,ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు నల్లగొనీ శ్రీనివాస్, ఉమామహేశ్వర్, లింగంపల్లి శ్రీనివాస్,అంజాద్, పయ్యావుల మహేష్,బెల్లం నరేందర్, గున్నాల కన్నాంబ, నరాల శ్రీకాంత్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు**



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం) :** పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి రవీందర్ అన్నారు. శుక్రవారం గొండ రాధా సుధాకర్లకు చెందిన ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పేదల సొంతింటి కలలను నిజం చేయడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తూ వారికి అండగా ప్రభుత్వం నిలబడుతుందని అన్నారు. నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరిగిందని అందులో భాగంగా లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గు వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పొన్నగంటి కుమార్ విష్ణువర్ధన్ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము నాయకుల కడెం జనార్ధన్ పొనగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు ఆత్మీయ సన్మానాలు

**వాకర్స్ సమస్యలను పరిష్కరిస్తా**

**మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తా**

**వాకర్స్‌కు హామీ ఇచ్చిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**





**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మొలుగు ప్రశాంత్ కుమార్ ను జమ్మికుంట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నగంటి శారద మల్లయ్య శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ ను తమ స్వగృహానికి ఆహ్వానించి శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని జమ్మికుంట పట్టణ అభివృద్ధి ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం ప్రశాంత్ వారికి కృతజ్ఞతలు తెలిపి తప్పకుండా మీ సహకారంతో పట్టణ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు..

**వాకర్స్ తో మమేకమై...**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం వాకర్ ను కలిసి వారితో ముచ్చటించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్. ఈ సందర్భంగా వాకర్స్ నూతనంగా ఎన్నికైన ప్రశాంత్ ను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ, త్వరలోనే డిగ్రీ కళాశాల మైదానాన్ని మినీ స్టేడియం గా తీర్చి దిద్దుతానని వాకర్స్కు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన సింథటిక్ ట్రాక్ ఏర్పా టుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ దొడ్డ శ్యాం కుమా ర్ దోమకుంట్ల రవి బొల్లం చందు రావికంటి శ్రీధర్ లింగారావు ముక్కవేణు జొన్నల వెంకన్న లెంకలపల్లి మధు పాల్గొన్నారు.

## శుక్రవారం సభ ద్వారా ప్రజారోగ్య పర్యవేక్షణ

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం) :** శుక్రవారం సభల్లో అంగన్వాడి, వైద్య సిబ్బంది ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చొప్పదండి మండలం చాకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, తల్లీ పిల్లల ఆరోగ్యానికి, పోషణకు శుక్రవారం సభ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. బరువు తక్కువగా ఉన్న శిశువుల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, అలాంటి పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను ఎన్ఆర్సి లో చికిత్స అందించి సాధారణ బరువు పెరిగేలా చూస్తున్నామని తెలిపారు. శుక్రవారం సభలో 95 శాతం మంది మహిళలు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారని, 245 మంది మహిళలకు రెండవ దఫా స్క్రీనింగ్ పూర్తయిందని, ఇది మంచి విషయమని అన్నారు. శుక్రవారం సభలో ఏర్పాటు చేసే హెల్త్ క్యాంపులను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లల ఆరోగ్యం పై ఎలాంటి సందేహాలు ఉన్నా శుక్రవారం సభలో ప్రభుత్వ వైద్యునికి తెలియజేయాలన్నారు. ప్రతినెలా అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గ్రామాల వారీగా ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన నివేదిక తెప్పించుకొని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. మహిళా సర్పంచులు శుక్రవారం సభ నిర్వాహణకు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షలు పూర్తయ్యేంతవరకు పిల్లలను కచ్చితంగా ప్రతిరోజు బడికి, ప్రత్యేక తరగతులకు పంపించాలని కోరారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, శిశువులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, గ్రామ సర్పంచ్ పురం మాధవి, ఉపసర్పంచ్ వేముల శేఖర్, సిడిపిఓ నర్సింగారాణి పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేయాలి

**మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్**



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం) :** జమ్మికుంట పట్టణ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారంజమ్మికుంట మున్సిపాలిటీలో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని 30 వార్డులలో గెలిచిన ప్రతి ఒక్క కౌన్సిలర్ కు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఓటు అడిగే విధానంలో అక్కడి సమస్యలను అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలు అవార్డులలో తాము అభివృద్ధి చేస్తామనే నమ్మకంతో ప్రతి ఒక్కరిని ఎన్నుకోవడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్క కౌన్సిలర్ కూడా వార్డు అభివృద్ధికి కృషి చేయడంతో పాటు జమ్మికుంట పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహా య సహకారాలు అందించాలని తాను చైర్మన్ అయినప్పటికీ కౌన్సిలర్లు అందరికీ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందజే స్తానని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయాలను పక్కకు పెట్టి మున్సిపాలిటీలో ఉన్న 30 మంది కౌన్సిలర్లు ఒక కుటుంబ సభ్యుల వలె ఉంటూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని అధికారుల సూచనలతో జమ్మికుంట పట్టణాన్ని ముందుకు తీసుకుపోవడంతో పాటు నిధుల విషయంలో అధికార పార్టీ నాయకులతో మాట్లాడి నిధులు మంజూరికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. వార్డు యొక్క సమస్యలు జమ్మికుంట పట్టణాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదాం అని కౌన్సిలర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి జావేద్ పాల్గొన్నారు.

## నా ప్రశ్నలకు ఎమ్మెల్యే గంగుల సమాధానం చెప్పాలి

**నాపై అసత్య ప్రచారాలు చేయించడం బావ్యం కాదు**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్**



**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం) :** తాను సంధించిన ప్రశ్నలకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని , జవాబు చెప్పలేక , పనికిమాలిన వాళ్లతో నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం రోజున గుగ్గిల రమేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గంగుల కమలాకర్ పై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని, మాట్లాడిన భాషలో ఎక్కడ కూడా అన్ పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించలేదన్నారు. చేసిన వ్యాఖ్యలకు గంగుల కమలాకర్ తనపై విద్వేషంతో జవాబు చెప్పలేక మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేక ధైర్యం , దమ్ము లేకనే ఆయన అనుచరులతో మాట్లాడిస్తున్నారని , ఇది ఆయన సిగ్గుమాలిన తనానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గుగ్గిల్లపు ఇంటిపై, వాసాల రమేష్ ఇంటిపై దాడులు చేయిస్తానని చెప్పిన కమలాకర్, నేటి వరకు దాడులు చేసే ధైర్యం చేయలేదని , భయపడ్డారన్నారు. గంగుల కమలాకర్ కు ఇప్పటికైనా దమ్ముంటే తాను ఎప్పుడు ఒంటరిగానే తిరుగుతానని, నువ్వు వస్తావో, నీ అనుచరులను పంపిస్తావో.. దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. గుగ్గిళ్ళపు రమేష్ అంటే ఆషామాషీ వ్యక్తి కాదని ఐదుసార్లు ప్రజా జీవితంలో నిలబడి గెలిచానని నీలాగా భూమాఫియాను ప్రోత్సహించి, గుండాయి జాన్ని, రౌడీయిజాన్ని పెంచి పోషించలేదని.. ప్రజలను ఇబ్బంది పెట్టేటువంటి పనులను చేయలేదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపనలు మానుకొని మూసుకొని కూర్చొని ఉండాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను రాజకీయంగా బొంద పెట్టడమే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో, బిజెపి పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా ఎలా గెలుస్తావో చూస్తామని, మేము సవాల్ విసురుతున్నమనీ, ఈ సవాలుకు నువ్వు కట్టుబడి ఉండు నీకు దమ్ముంటే గెలిచి చూపించు, నువ్వు ఎలా గెలుస్తావో మేము చూస్తామని సవాల్ విసిరారు. 2028లో బిజెపిని అడ్డుకొని చూడు నీకు దమ్ముంటే, నువ్వు ఎమ్మెల్యే గా నిలబడు నీస్థానం ఏమిటో చూపిస్తామన్నారు. నీ చుట్టూ ఉన్న కోటరీ మాయం చేశాం, కేవలం డబ్బుకు నీ ఎంగిలి మెతుకులకు ఆశపడ్డ వాళ్లు మాత్రమే నీవద్ద మిగిలారని, డబ్బు బలంతోనే నువ్వు మిగిలి ఉన్నావని, గంగుల ప్రజాబలం ప్రజావిశ్వాసం కోల్పోయాడని ఎద్దేవా చేశారు. అసత్య ప్రచారాలు నీ అనుచరులతో మాట్లాడించడం ఆపకపోతే నీ రాజకీయ జీవితంలో ఎన్ని మలుపులను మీడియా ముఖంగా ఆధారాలతో సహా బయట పెడతానని హెచ్చరించారు.

## బండి సంజయ్ తక్షణమే ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**డంపింగ్ యార్డ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి**

**విద్యార్థుల పరీక్షలకు ఆటంకం**

**కలుగకుండా ఎన్నికలు నిర్వహించాలి**

**ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్**

**అంబటి జోజిరెడ్డి డిమాండ్**



**కరీంనగర్,ఫిబ్రవరి 20(నినాదం) :** నగరంలోని డంపింగ్ యార్డ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యాలంలో రాష్ట్ర కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌ను తరలిస్తామని, అభివృద్ధి పనుల కోసం రూ.20 కోట్లు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన బండి సంజయ్ వెంటనే ఆ నిధులను మంజూరు చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. నగర ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డంపింగ్ యార్డ్‌ను నగర పరిధి బయటకు తరలించే చర్యలు తక్షణమే చేపట్టాలని కోరారు. ఆర్ ఓబీ నిర్మాణం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేయాలనీ బండి సంజయ్ ని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ముఖ్య పాత్ర పోషించిందని, గణనీయమైన ఓట్లు సాధించిందని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తమ పార్టీ 15 మంది అభ్యర్థులను గెలిపించిందని వెల్లడించారు. ప్రజాభిప్రాయాన్ని పక్కనపెట్టి అభ్యర్థులను పార్టీలు గురించేస్తున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండారాష్ట్ర ప్రభుత్వం పరిషత్ ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. రాబోయే జడ్‌పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ నాయకులు దరఖాస్తు చేసుకో వాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 15 అభ్యర్థులను గెలిపించారని, అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు, మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

### పర్లపల్లిలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర



**కరీంనగర్, ఫిబ్రవరి 20(నినాదం) :** తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర ను నిర్వహించారు. శివాజీ జయంతి సందర్భంగా పర్లపల్లిలోని శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన శోభాయాత్ర కన్నుల పండుగ సాగింది. హైందవ ధర్మ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధుడు, హిందుత్వమే నినాదంగా , స్వధర్మమే ప్రధానంగా భారత జాతిలో స్వాభిమానాన్ని నింపిన వీరుడు, భారత జాతిని పుష్కరుల నుండి రక్షించిన ధీరుడు , హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ అని శివాజీ ఉత్సవ సమితి నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో సహా వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శివాజీ ఉత్సవ సమితి కోరిక మేరకు గ్రామంలో శివాజీ విగ్రహా ఏర్పాటుకు సహకరిస్తామని సర్పంచ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన మార్కెట్ వైస్ చైర్మన్



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన ములుగు ప్రశాంత్ కుమార్ వైస్ చైర్మన్ ఎండి జావేద్ లను ఘనంగా సన్మానించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి. శుక్రవారం పట్టణంలోని 20 వ వార్డు సందర్శనకు వచ్చిన చైర్మన్ వైస్ చైర్మన్ లను సాధారంగా ఆహ్వానించి సన్మానించినట్లు సతీష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 20వ వార్డు అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి పనులకు అండగా నిలవాలని వారిని కోరినట్లు తెలిపారు.

### జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక పొత్తు..

**బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు..**

**అట్టహాసంగా బిజెపి కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం..**



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం) :** బిజెపి కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం పురస్కరించుకుని పట్టణంలో పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, స్వామి వివేకానంద, గాంధీ విగ్రహాలకు బిజెపి కౌన్సిలర్లు పూలమాల వేసి, స్మరించుకున్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు దిలీప్ అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ ఆయాజ్ మూడోవ వార్డు కౌన్సిలర్ కొలకాని రాజకుమారి–రాజు, 10వ వార్డు కౌన్సిలర్ తూర్పటి చందన–శంకర్, 20వ వార్డు కౌన్సిలర్ గుర్రం కావ్య–పరుశరాములు తో ప్రమాణ స్వీకారం చేయించారు, కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లను చైర్మన్, వైస్ చైర్మన్లు శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు స్పష్టమైన మెజారిటీ లేక పోయినా ఆరెండు పార్టీలు అనైతిక పొత్తు కొనసాగించాలని లోపాయికారీ ఒప్పందం చేసుకుని చైర్మన్ ఎన్నికల్లో పాల్గొన్నాయని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు విమర్శించారు, కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలు చైర్మన్ ఎన్నిక కోసం బిజెపి మద్దతు కావాలని అడిగాయని, మద్దతు ఇస్తే బిజెపికి వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లకు కోట్ల రూపాయల ఆశ చూపిన బిజెపి కౌన్సిలర్లు పార్టీ నిర్ణయం మేరకు అవినీతి పార్టీలకు మద్దతు ఇవ్వకుండా చైర్మన్ ఎన్నికల్లో పాల్గొనలేదని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**క్రీడాకారులకు సిఎం కప్ పోటీల ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు**

**నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర్**

**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని నల్గొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మేకల అభినవ స్టేడియంలో రాష్ట్ర స్థాయి కోకో పోటీలను ప్రారంభ కార్యక్రమంలో భాగంగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని (టార్చ్) వెలిగించి మ్యాచ్ ను ప్రారంభించారు అనంతరం శాంతి, సామరస్యానికి చిహ్నంగా పావురాలను ఎగురవేసి, రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలినారు. ఈ సందర్భంగా నగర మేయర్



మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నారని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలులో రాణించాలి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభ గుర్తించి వారిని వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం సీఎం కప్పు నిర్వహిస్తుందని క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరత్వాన్ని కలిగిస్తాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూనియర్ కోకో పోటీలు నిర్వహించడం 33 జిల్లాల క్రీడాకారులు కష్టపడి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ,గ్రామీణ స్థాయి నుంచి విద్యార్థులను గుర్తించి తోడ్పడదించడమే సి ఎం కప్ పోటీల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు ఇలాంటి పోటీల ద్వారానే తయారవుతారని ,క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రాష్ట్రస్థాయి జూనియర్ బాలికలకు బాలురకు కోకో పోటీలను జిల్లాలో నిర్వహించడం గర్వంగా ఉందని జిల్లాలో క్రీడాకారులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అక్బర్ అలీ, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి,కార్పొరేటర్ ఖలీల్,ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ అధికారులు, కోచ్‌లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**ఏవో రజిని**



**కోదాడ,ఫిబ్రవరి 20(నినాదం):** కోదాడ మండలంలోని రైతులు తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పాలెం రజని సూచించారు. శుక్రవారం నల్లబండగూడెం, కొమరబండ, కాపుగల్లు, గుడిబండ గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. ఆధార్ కార్డు లింక్ అయిన మొబైల్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పీఎం కిసాన్, రైతుబంధు తదితర పథకాల లబ్ధి కోసం రిజిస్ట్రేషన్ అవసరమని పేర్కొన్నారు.

# వైద్య సేవలు పేదలకు అందాలి

**చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ బాబు**



**కోదాడ,ఫిబ్రవరి 20 (నినాదం):** కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన శ్రీ లేఖ హాస్పిటల్‌ను శుక్రవారం కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అనే సూక్తిని స్మరిస్తూ, వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా సామాజిక దృక్పథంతో రోగులకు సేవలు అందించాలన్నారు . ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మీసా రోహిత్ ఎంబిబిఎస్,ఎండి క్రిటికల్ కేర్ మరియు ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ కూరపాటి శ్రీలేఖ ఎంబిబిఎస్, డిజిఓ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు ఇరువురు యువ వైద్యులు కోదాడలో సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారింగుల అంజి, డాక్టర్ దశరథ,డాక్టర్లు రామారావు, అశోక్, గౌరీనాథ్, ప్రసాద్,కరుణశ్రీ, సురేష్, కొత్తమాసు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణకు సన్మానం




**మిర్యాలగూడ ఫిబ్రవరి 20 (నినాదం) :** మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా చిలుకూరి సుధా బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన తదుపరి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులకు, మంత్రులకు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి వారిని సన్మానించడం జరిగింది. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ కౌన్సిలర్ ఇంటికి చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ నేరుగా వెళ్లి కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అందులో భాగంగా 36వ వార్డు కౌన్సిలర్ ఆరిఫా అబ్దుల్లా ఇంటికి వెళ్లి పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆరిఫా అబ్దుల్లా ఆధ్వర్యంలో చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణకు శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి సీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో షేక్ షాదుల్లా, రజాక్ హుస్సేన్, మస్తాన్, ఇమామ్ భాషు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగం అభివృద్ధితో ఉపాధి అవకాశాలు

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం):** జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతోసహజ, ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత గల ప్రదేశాలను గుర్తించి సమగ్ర మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో టూరిజంపై నిర్వహించిన సమావేశంలో పర్యాటక ప్రాధాన్యత గల ప్రాంతాలుగా పచ్చల ఛాయా సోమేశ్వర ఆలయం, లతీఫ్ సాబ్ గుట్ట, కాపురాల గుట్టపై రోప్‌వే ఏర్పాటు, డిండిప్రాజెక్ట్ వద్ద బోటింగ్ సదుపాయాల విస్తరణ, దేవరచర్ల శివాలయం, కాశిరాజుపల్లి ఏలేశ్వరం, ఏకేబీఆర్ అజిలాపురం జలపాతం, పాలెం లక్ష్మీనరసింహస్వామి ఆలయం, అలాగే నెల్లికల్లు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలను అభివృద్ధి చేసే విషయమై సమీక్షించారు. గుట్టల ప్రాంతాలలో రోప్‌వేలు, వ్యూ పాయింట్లు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభవం కలుగుతుందని, అటువంటి ప్రాజెక్టులకు సాంకేతిక సాధ్యత నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జలపాతాలు, అడవి ప్రాంతాలలో ఏకో టూరిజం అభివృద్ధి చేసి ప్రకృతి సంరక్షణకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా స్థానిక యువతకు గైడ్స్, హోం స్టేలు, ఫుడ్ కోర్టులు, హస్తకళల విక్రయ కేంద్రాలు, ట్రాన్స్‌పోర్ట్



సదుపాయాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా ఆదాయం పెరగడంతో పాటు, ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని, అందువల్ల త్వరితగతిన సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఏఎస్పి రమేష్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి ,చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, బుద్ధవనం ఇంచార్జ్ శ్యాం సుందర్,టూరిజం, అటవీ, ఆర్కియాలజీ శాఖల అధికారులు హాజరయ్యారు.

# భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులకు భూ సేకరణపై రెవెన్యూ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, భూ యజమానులకు చట్టబద్ధంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, నేషనల్ హైవే, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. భూ యజమానులతో చర్చలు జరిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని, పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ప్రాజెక్టు అమలులో ప్రజల సహకారం కీలకమని, అధికారులు ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పిఓ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు ముగిసిన ఐదు రోజుల శిక్షణ

**అమరచింత, ఫిబ్రవరి 20(నినాదం):** అమరచింత మండలంలోని వార్డు సభ్యులకు గత 5 రోజులుగా మండలంలోని జూరాల క్యాంపు రైతు వేదికలో ఇస్తున్న శిక్షణ కార్యక్రమం నేడు ముగిసింది. ఈ కార్యక్రమంలో శిక్షకులు కరుణాకర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, మోహన్, నరేష్ వార్డు సభ్యులకు గ్రామ అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా నిధులు వినియోగం పై సభ్యులకు అవగాహన కల్పించారు. వార్డు సభ్యుడు తన వార్డుపై దృష్టి పెట్టాలని నిధులను వినియోగించి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని శిక్షకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి ఓ నరసింహయ్య వార్డు సభ్యులు పాల్గొన్నారు.




# అబ్దుల్లా, లక్ష్మణ్‌లకు ఘన సన్మానం



**మిర్యాలగూడ ఫిబ్రవరి 20 (నినాదం) :** మిర్యాలగూడ స్వర్ణకారుల సంఘం మాజీ అధ్యక్షులు, సీనియర్ నేతలు, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున వివిధ వార్డుల నుంచి పోటీచేసి కౌన్సిలర్ గా ఎన్నికైన స్వర్ణకారుల సంఘం సభ్యులను శుక్రవారం స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మిర్యాలగూడ పట్టణంలోని 27వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ గా గొట్టిముక్కల ఝాన్సీ లక్ష్మణ్, 36 వార్డు నుంచి కౌన్సిలర్ గా ఆరిఫా అబ్దుల్లా ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా అబ్దుల్లా, లక్ష్మణ్ లను శాలువాలు పూలమాలలతో బోకేలను అందజేసి ఘనంగా సన్మానించారు. స్వర్ణకారుల సంఘం సభ్యులు ఇద్దరు కౌన్సిలర్ గా విజయం సాధించి సంఘానికి వన్నె తెచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు గుంటోజు మధు ప్రధాన కార్యదర్శి చిలుకూరి అశోక్, కోశాధికారి బ్రహ్మచారి, చల్లటి నరసింహ చారి, పరిపూర్ణాచారి, జిల్లపల్లి సంతోష్, షేక్ జిలాని, సైదాచారి, కిరణ్, మస్తాన్ పెద్ద మధు, ఎస్.కే. భాష, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నం సోదరులకు మంత్రి పరామర్శ

**రెడ్యాలలో రాఘు వేందర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు**



**మహబూబాబాద్, ఫిబ్రవరి 20(నినాదం):** బిగ్ టివి గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి ,టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ,రాష్ట్ర సవిందాన్ కమిటీ సభ్యులు వెన్నం శ్రీకాంత్ రెడ్డిల తండ్రి వెన్నం రాఘు వెందర్ రెడ్డి ఈనెల 11 న మృతి చెందగా శుక్రవారం రాష్ట్ర రోడ్ల భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి ,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శించి స్వర్గీయ వెన్నం రాఘు వెందర్ రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెన్నం కుటుంబాలను పరామర్శించారు. కీర్తిశేషులు రాఘు వేందర్రెడ్డి మృతి తీరని లోటు అన్నారు. వ్యవసాయం పట్ల మక్కువతో సొంత గ్రామాల్లో ఉండి , వ్యవసాయం చేస్తూ చివరి వరకు గ్రామంలోనే ఉన్నారని కీర్తిశేషులు వెన్నం రాఘు వెందర్ రెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి డీసీసీ అధ్యక్షురాలు భూక్యా ఉమా మురళి నాయక్ పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన ఖానాపురం అంగడి

**నర్సంపేట, ఫిబ్రవరి 20 (నినాదం) :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా, గ్రామానికి ఆర్థిక వనరులు సమకూర్చాలని సంకల్పంతో ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగడి(సంత) శుక్రవారం సర్పంచ్ దాసరి రమేష్ పాలకవర్గం గ్రామ ప్రజల నడుమ రిబ్బ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అంగడిని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం నాడు ఖానాపురం మండల కేంద్రంగా నిర్వహించే వారపు సంతలో కూరగాయలు చిరు వ్యాపారులకు కేవలం 10 రూపాయలు, పశువులకు 30 రూపాయలు రహదారితో అంగడిని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అంగడిని ఖానాపురం పరిసర ప్రాంత ప్రజలు, నర్సంపేట నియోజకవర్గం ప్రజలు వ్యాపారులు చిరు వ్యాపారులు,బేరం చేసే వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంగడి నిర్వహణ మొత్తం ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు చూసుకుంటారని తెలిపారు. ఖానాపురం చుట్టుప్రక్కల పల్లెలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వ్యాపారం సమృద్ధిగా నడుస్తుందని దీనిని వ్యాపారస్తులు సద్వినం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉప్పు రాజు నిర్వాణ కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట



ప్రసాద్ రావు, గుండ్లపల్లి విజయ్ , చలికంటి మల్లికార్జున్ సభ్యులు కందుల రమాదేవి కామిశెట్టి లక్ష్మి శాఖమూరి ముఖేష్ చౌదరి భూక్య స్రవంతి ఈలపొంగు కొమరమ్మ తోటకూరి సంధ్య గుండ్లపల్లి మంజుల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ సర్పంచులు పరుచూరి సుబ్బారావు తక్కలపల్లి రమేష్ మాజీ ఎంపీటీసీలు బోడ పూలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ మేడిద కుమార్ పెద్ద ఎత్తున గ్రామస్తులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 20(నినాదం):** శుక్రవారం స్థానిక ఐడిఓసిలో మార్చిలో జరగబోయే ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సీ ఎస్ అండ్ డీఓస్‌లతో జిల్లా విద్యాశాఖ అధికారి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో 45 పరీక్షా కేంద్రాలకు గాను 45 చీఫ్ సూపరింటెడ్లు, 45 డిపార్ట్మెంట్ ఆఫీసర్‌లకు ఒక రోజు ఓరియెంటేషన్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్ఎస్సి పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా ,పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని 45 పరీక్ష కేంద్రాల్లో 8154 మంది విద్యార్థులు



పరీక్షకు హాజరవుతున్నారని ఉదయము 9 గంటల 30 నిమిషాల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహించబడతాయని సెంటర్లలో శుభ్రత, తాగునీటి సదుపాయం, సీసీటీవీ , ట్యూబ్ లైట్ , టాయిలెట్ ,డ్యూయల్ బెంచీలు వాటర్ తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారని, ప్రశ్నాపత్రాల రవాణా, సీలింగ్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సెంటర్ల సమీప ప్రాంతాల్లో 144 సెక్షన్ విదించబడుతుందని , జిరాక్స్ సెంటర్లు మూసి వేయబడతాయని, సెంటర్ లోకి ఎట్టి పరిస్థితులలో సిఎస్ గాని డివో గాని, ఇన్విజిలేటర్ గాని, విద్యార్థులు, విధులలో పాల్గొనే ఎవరైనా, సెల్ ఫోన్ గాని, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ గాని, పరీక్ష సెంటర్లోకి తీసుకుపోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ ఈ మందుల శ్రీరాములు డిఎస్ ఓ అప్పారావు. డిసిఈబి సెక్రటరీ బాలాజీ, అన్ని మండల విద్యాశాఖ అధికారులు, సి ఎస్ ,డి ఓ లు కార్యాలయ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్లు, ఎస్బి శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేస్తాం : ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం):** తెలంగాణ ప్ర జాప్రభుత్వం నకిరేకల్ నియో జకవర్గంకు తొలివిడతగా 3,5 00 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వెల్లడించారు. ఇండ్లులేని ప్రతి పేద కుటుం బానికి విడతలవారిగా ఇళ్లు మంజూరు చేసి వారి సొంతింటి క లను సాకారం చేస్తామని స్పష్టం చేశారు.యాదాద్రి భువన గిరి జిల్లా రామ న్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామా నికి చెందిన ఏర్వ మమత, గణేష్ లు నూతనంగా నిర్మించు కున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పే దల సంక్షే మమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సా గుతోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇం దిరమ్మ ఇండ్లు వచ్చాయని, గత ప్రభుత్వ 10 సంవత్సరాల పా లనలో ఏ ఒక్క పేదవాడికి కూడా ఇల్లు



ఇవ్వలేదని గుర్తు చేశారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరచడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో మా ర్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మండల ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించాలి

**దుగ్గొండిలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్**

**నర్సంపేట, ఫిబ్రవరి 29 ( నినాదం) :** దుగ్గొండి లోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం సందర్శించి, పీఎంశ్రీ పథకం కింద మంజూరైన నిధుల వినియోగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు విద్యా వాతావరణాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, నూతన వంటశాల, భోజనశాల, సైన్స్ ల్యాబ్, ఏటీఎల్ ల్యాబ్, గ్రంథాలయం, బాలురు--బాలికల మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు మరియు పాఠశాల ప్రాంగణంలోని పచ్చదనాన్ని స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పీఎంశ్రీ పథకం లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించాలన్నారు. నూతనంగా నిర్మించిన వంటశాలను పూర్తిగా శుభ్రపరిచి తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, ప్రస్తుత వంటశాల ప్రదేశాన్ని ఖాళీ చేసి శుభ్రపరచి అంగన్వాడీ కేంద్రానికి అప్పగించాలని ఆదేశించారు. వంటశాల సమీపంలోని డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. నూతన భోజనశాలను పరిశుభ్రంగా నిర్వహిస్తూ విద్యార్థుల భోజనానికి సద్వినియోగం చేయాలని తెలిపారు. బాలికల మరుగుదొడ్లకు సౌకర్యవంతమైన మార్గం నిర్మించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత మరియు తాగునీటి సదుపాయాల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. సైన్స్ ల్యాబ్‌కు ర్యాంప్ నిర్మించి దివ్యాంగ విద్యార్థులకు సౌలభ్యం కల్పించాలని, అన్ని కిటికీలకు మెష్ అమర్చాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలను



క్రమబద్ధంగా అమర్చి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలన్నారు. సైన్స్ ల్యాబ్ మరియు ఏటీఎల్ ల్యాబ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. క్రీడా సామగ్రిని సక్రమంగా ప్రదర్శించి విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని, పాఠశాల ప్రాంగణంలోని చెట్లకు పేర్లు పెట్టి క్యూ ఆర్ కోడ్లతో లేబుల్ చేయాలని, "ఒక విద్యార్థి -- ఒక మొక్క" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సందర్శనలో గుర్తించిన లోపాలను ఒక వారం లోపు సరిచేసి, ఫోటోలతో కూడిన అనుసరణ నివేదికను సమర్పించాలని ప్రధానోపాధ్యాయునికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత మరియు నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడం ద్వారా పీఎంశ్రీ పథకం లక్ష్యాలను సాధించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, ప్రధానోపాధ్యులు సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# బాలల భవిష్యత్ కోసం బాధ్యతగా పని చేయాలి

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ వచన్ కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** బాలల భవిష్యత్తు కోసం, వారి హక్కుల కోసం ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ బాధ్యతగా విధి నిర్వహించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ బొర్ర వచన్ కుమార్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు పాఠశాలలను, హాస్పిటల్‌ను విజిట్‌కు వచ్చిన ఆయనకు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి పుష్పగుచ్ఛంతో స్వాగతం తెలిపారు. అనంతరం భూపాలపల్లి లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను, అంగన్వాడి సెంటర్ ను, మైనార్టీ బాలుర పాఠశాలను, ప్రభుత్వ హాస్పిటల్ ను, సింగరేణి ఏరియా హాస్పిటల్ ను, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ కాటారం ను సందర్శించారుజ నేటి బాలలే రేపటి పౌరులుగా నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించి భవిష్యత్ తరాన్ని బాగు చేయాలన్నారు. హాస్పటల్లో బాల రోగుల బాగోగులు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్‌ఓ కు సూచించారు. అలాగే మైనారిటీ పాఠశాలలోని విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. అంగన్‌వాడిలోని పౌష్టికాహారం ప్రతి బాలలకు అందే విధంగా చూడాలని సిడిపిఓ సూపర్వైజర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్. హె అనిల్ చందర్రావు , జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్ డిప్యూటీ సూపర్డెంట్ వెంకటరత్నం బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా వెటర్నరీ డాక్టర్ కుమారస్వామి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ విజేతకు అభినందన



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 (నినాదం):** ఇటీవల జరిగిన సిఎం కప్ బాడ్మింటన్ విభాగం లో ఫైనల్ లో గెలుపొంది సిఎం కప్ సాధించి, రాష్ట్ర స్థాయి టీమ్ కు కెప్టెన్ గా ఎంపికైన ఆర్ .భవ్యశ్రీ, రన్నింగ్ లో తృతీయ బహుమతి సాధించిన శ్రీనివాస్ ను కళాశాల యాజమాన్యం కిరణ్ కుమార్ ,నరేందర్ రెడ్డి ,పి ఎల్ ఎన్ రెడ్డి ,హనుమంత రెడ్డి లు అభినందించి క్రీడల్లో బహుమతులు గేలవడం తమ కే ఎల్ ఎన్ కళాశాల కు గర్వకారణమని కప్ గెలవాలని ఆశభావం వ్యక్తం చేసారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ, టీజీ ఎమ్ ఐ డి సి అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో కలిసి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కొనసాగుతున్న వైద్య సేవలు, సిటీ స్కాన్, ఎమ్మారై, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు, నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణ పనులు, ఎమ్మారై, సిటీ స్కాన్, డయాలసిస్ సెంటర్ పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, సీలింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఏసీ ఫిట్టింగ్, తలుపులు, కిటికీలు తదితర సివిల్ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు కోసం అవసరమైన సీలింగ్, ఏసీ ఫిట్టింగ్, విద్యుత్ సరఫరా, కంప్యూటర్ మార్పులు తదితర పనులను పూర్తి చేసి నిర్ణీత గడువులోగా ఏర్పాటు చేయాలని తెలిపారు. సిటీ స్కాన్ యంత్రం ప్రారంభమైనప్పటికీ టెక్నీషియన్ కొరత కారణంగా సేవలు అందుబాటులోకి రాలేదని, వాకింగ్ ఇంటర్వ్యూల ద్వారా సిటీ స్కాన్ టెక్నీషియన్ నియామకం చేపట్టి త్వరితగతిన సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో ఖాళీగా ఉన్న డైస్ భవనంలో ఆఫ్తాల్మాలజీ, సైకియాట్రీ, ఫిజియోథెరపీ, డెంటల్ ఓపీలు ప్రారంభించి రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి 5 పడకల డయాలసిస్ సెంటర్ మంజూరైన నేపథ్యంలో గదులను గుర్తించి నీటి, విద్యుత్, ఏసీ తదితర సౌకర్యాలతో నూతన డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాలుగు దిక్కుల చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి చెత్తను సరైన విధంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆస్పత్రికి మూడు వైపులా ఉన్న గేట్ల వద్ద క్యాటిల్ ట్రాప్‌లు ఏర్పాటు చేసి పందులు, కుక్కలు సంచరించకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ వెంకటరత్నం, టీజీ ఎమ్ ఐ డి సి ఇంజినీర్ రవి కిరణ్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**టిపిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్**





**అమరచింత, ఫిబ్రవరి 20, (నినాదం):** మత్స్య కార్మికులు ఆర్థిక అభివృద్ధి చెందిందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృత నిశ్చయంతో ఉన్నారని టిపిసిసి, కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని జూరాల జలాశయంలో 8 లక్షల రొయ్యల పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చేప పిల్లల తో పాటు రొయ్యలను కూడా పెంచితే మత్స్యకారులు ఆర్థిక అభివృద్ధి చెందుతారని ఉద్దేశంతో ముఖ్యమంత్రి గత సంవత్సరం 8 లక్షలు ఈ సంవత్సరం ఎనిమిది లక్షల రొయ్యలను పంపిణీ చేశారని అన్నారు. గత పాలనలో జరిగిన అవకతవకలను దృష్టిలో పెట్టుకుని అలా జరగకుండా ముఖ్యమంత్రి రూ,110 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రితో మాట్లాడి చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టారని తెలిపారు. గతంలో 20 లక్షల చేప పిల్లలు వదులుతామని చెప్పి రెండు లక్షలు వదిలి అవినీతికి పాల్పడి చేతులు దులుపుకొని అనేక అవకతవకలకు అప్పటి ప్రభుత్వం పాల్పడిందని ఆరోపించారు. భీమవరం, ఏదైతే ఆంధ్ర ప్రాజెక్టు నుండి వచ్చిన ప్రాజెక్టులకు గత పాలకుల అవకతవకులకు పాల్పడ్డారని అటువంటి వాటికి తావు లేకుండా వాకిటి శ్రీహరి తన దూరదృష్టితో వ్యవహరించారని అన్నారు. ముఖ్యమంత్రి మంజూరు చేసిన రూ,110 కోట్ల రూపాయల వినియోగంపై మంత్రి అనేక సమీక్షలు జరిపి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చేసిన ఘనత డాక్టర్ వాకిడి దక్కిందన్నారు. మత్స్య శాఖ ఏడి లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ మత్స్యకారులకు చేపలతో పాటు రొయ్యలను కూడా పంపిణీ చేయాలనే ఒక సదుద్దేశంతో రొయ్య పిల్లల పంపిణీ మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిందని లక్ష్మయ్య తెలిపారు. పెద్దపెద్ద రిజర్వాయర్లలో ఈ రొయ్యల పెంపకాన్ని చేపల పెంపకాన్ని చేపడుతున్నామన్నారు. జూరాలలో ఎనిమిది లక్షలు సరళ సాగర్ లో 2 లక్షలు రామన్ పాడు లో 1.60 లక్షల రొయ్య పిల్లలను వదిలినట్లు పేర్కొన్నారు. మత్స్యకార అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి అనుగుణంగా మత్స్యకారులు చేప పిల్లలను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ, వై చైర్ పర్సన్ రాధా, మండల అధ్యక్షులు కెజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నందిమల్ల ఈర్ల దీన్నే మిట్ట నందిమల్ల సర్పంచులు రాజేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ సర్వారెడ్డి, ముదిరాజు రమేష్, టి రవికాంత్, కౌన్సిలర్లు ఎరుకలి రాములు, మాధవి, ప్రకాశం, డైరెక్టర్స్ కమలాకర్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిజిటల్ తరగతులు అర్థమయ్యేలా బోధించాలి : కలెక్టర్

**అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





**మహబూబాబాద్ ఫిబ్రవరి 20(నినాదం) :** శుక్రవారం సాయంత్రం కురవి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ (బాలికల) పాఠశాల, మహబూబాబాద్ పట్టణంలోని మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలురూ) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టడీ అవర్ లో జరుగుతున్న కంప్యూటర్, తరగతులను స్వయంగా పరిశీలించారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ పెంచాలని తెలిపారు. నాణ్యమైన డైట్ మెనూ అందించాలని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే స్టడీ లో దృష్టి పెడతారని అందుకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులు వారి మండలాలలో ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీ చేసి ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం, వార్డెన్, ప్రిన్సిపల్ లకు తగిన సూచనలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చే విధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు షెడ్యూలు ప్రకారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, వంట గది, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పిల్లలకు నూతన డిజిటల్ తరగతులు అర్థమయ్యే విధంగా బోధించాలని తెలిపారు. తాజా స్వచ్ఛమైన ఆహార పదార్థాలను కూరగాయలను పంటలకు ఉపయోగించాలని, వంట సిద్ధం చేసిన తర్వాత కచ్చితంగా ఉపాధ్యాయు లు రుచి చూసి పిల్లలకు అందించాలని తెలిపారు. పిల్లలకు అందించే భోజన విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. ఆయన వెంట సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపల్స్ ఉన్నారు.

# గ్రంథాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి


**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలోని గ్రంథాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. శుక్రవారం జిల్లాలోని గ్రంథాలయంలో 2026- 2027 ఆర్థిక సంవత్సరానికు సంబంధించిన బడ్జెట్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని 2026 -2027 ఆర్థిక సంవత్స రంకు సంబంధించిన బడ్జెట్ అంచనాలు సంచాలకులు, పౌర గ్రంథాలయ శాఖ తెలంగాణ హైదరాబాద్ వారికి ప్రతిపాదనలు పంపుటకు అనుమతించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకు నూతన పుస్తకంలు కొనుగోలు చేయుటకు ప్రాముఖ్యత చూపాలని అన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల నుండి రావల సిన గ్రంథాలయ పన్నును జిల్లా గ్రంథాలయ సంస్థకు జమ చేయాలని జిల్లా పంచాయతీ అధి కారులను కోరారు. గ్రంథా లయ పన్ను సకాలంలో చెల్లించిన ట్లయితే పాఠకులకు మెరుగైన సేవ లను అందించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు, ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి.శ్రీలత, విద్యాశాఖ అధికారి కృష్ణమోహన్ , జిల్లా పంచాయతీ శాఖ అధికారి మోహన్ , జిల్లా పౌర సంబంధ సమాచార శాఖ అధికారి రంజిత్, గ్రంథాలయ సిబ్బంది టీ. చంద్రమౌళి పాల్గొన్నారు.

NINADAM CINEMA

# ఉస్తాద్ నుంచి 22న మరో సాంగ్ విడుదల




గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ కళ్యాణ్ – డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మార్చి 26న ఈ చిత్రం విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రమోషన్స్‌లో జోష్ పెంచింది. ఇప్పటికే ఓ పాటను రిలీజ్ చేయగా.. తాజాగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' సాంగ్ ప్రోమోను పంచుకుంది. పూర్తిపాటను ఈ నెల 22న విడుదల చేయనుంది. విజువల్స్, మ్యూజిక్‌ని బట్టి ఈ సాంగ్ పవర్‌ఫుల్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది.

# యశ్ టాక్సిక్ టీజర్ విడుదల



యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'టాక్సిక్'. 'ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్అప్స్' అనేది ఉప శీర్షిక. ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజెబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా, మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. మార్చి 19న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. విరోధం పెట్టుకొని బతకలేవు.. పట్టుదల వదిలేయ్ అనే డైలాగులతో మోస్ట్ వైలెంట్‌గా రాయాపాత్రలో యశ్ కనిపించారు.




# డాటర్ ఆఫ్ ప్రసాదరావు ట్రైలర్ విడుదల

రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. త్వరలోనే ఈ మూవీ విడుదల కాబోతోంది. 'రెక్కీ', 'విరాటపాలెం' మేకర్స్ నుంచి రాబోతోన్న మరో ఆసక్తికర థ్రిల్లర్ మూవీ ఇది. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు.



# ముంబైలో ఉండి.. చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా

**కపుల్ ఫ్రెండ్లీ మరో గీతాంజలి అంటూ ప్రభాస్ కితాబు**



నటుడు ప్రభాస్ ఫుడ్ లవర్...ఆయన వెరైటీ ఫుడ్ ఇష్టపడతారు. అందరికీ నా ఫుడ్ గురించి తెలుసుకోవాలని ఉంటుంది. మీకో ఆసక్తికర విషయం చెబుతాను. నేను అప్పుడప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెడతాను. 'ఆదిపురుష్' షూటింగ్ ముంబయిలో జరిగేటప్పుడు చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా. టీమ్ అందరూ షాక్ అయ్యారు. ఫ్లైట్‌లో ఆర్డర్ తీసుకొచ్చిన వ్యక్తి నా దగ్గరకు వచ్చి మీరు మాములు వాళ్లు కాదండీ' అంటూ చేసిన కామెంట్స్‌ను ప్రభాస్ గుర్తుచేసుకున్నారు. 'కపుల్ ఫ్రెండ్లీ' చూసి ఆ ఫీల్ నుంచి బయటకు రావడానికి చాలాసేపు పట్టిందని అగ్రనటుడు ప్రభాస్ అన్నారు. చివరి 20 నిమిషాలు మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. తాజాగా ఈ మూవీ టీమ్ ప్రభాస్‌ను కలిసింది. ఆ చిత్ర బృందంతో ప్రభాస్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. విజయవాడ పునుగులు అంటే తనకు ఇష్టమని చెప్పారు. నేను అభిమానుల కోసం సంవత్సరానికి మూడు, నాలుగు సినిమాల్లో నటిస్తున్నాను. కానీ, ఒక్కటే విడుదలవుతోంది. నాకు 'గీతాంజలి' అంటే చాలా ఇష్టం. అందరూ నాకు యాక్షన్ చిత్రాలంటే ఇష్టమనుకుంటారు. నాకు అన్ని జానర్‌ల పైనా ఆసక్తి ఉంది. ప్రత్యేకించి మణిరత్నం అభిమానిని అంటూ 'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడు నాకు 'గీతాంజలి' చూస్తున్న ఫీల్ కలిగింది. అందుకే నాలుగు సార్లు చూడాలని నిర్ణయించుకున్నానన్నారు. పూరి జగన్నాథ్‌లా ఎవరూ రాయలేరు. ఆయన 'బుజ్జిగాడు' కథ చెప్పినప్పుడు ఆశ్చ ర్యపోయాను. ఎలా చేయాలి అని టెన్షన్ వచ్చింది. తర్వాత ఆయన దర్శకత్వంలో 'ఏక్ నిరంజన్' చేశా. ఆయనలా డైలాగులు రాసేవాళ్లు ప్రపంచంలోనే లేరు. ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. నా సినిమాల్లో కాస్ట్యూమ్స్ కూడా డిఫరెంట్‌గా ఉండేలా చూస్తాను అన్నారు.మీ దృష్టిలో ప్రేమంటే ఏంటి?' అని హీరోయిన్ మానస వారణాసి అడగ్గా.. పర్సనల్ క్వశ్చన్ కదా అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. లవ్ అనగానే ప్రస్తుతానికి 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తొస్తుందన్నారు. ఈ సినిమా చూశాక ప్రేమలో పడాలని ఉందన్నారు. హీరో సంతోశ్ శోభన్ అడిగిన వెంటనే.. అతడికి ఫోన్ నంబరు ఇచ్చారు. ఈ మూవీ బ్యాక్‌డ్రాప్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. చెన్నైలో తాను గడిపిన రోజులు గుర్తుచేసుకున్నారు. ప్రభాస్‌కు హిట్ ఇచ్చిన 'వర్షం' డైరెక్టర్ శోభన్ తనయుడే ఈ సంతోశ్.

# 27న వస్తోన్న సన్ ఆఫ్...



సాయి సింహాద్రి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'సన్ ఆఫ్'. బత్తుల సతీష్ దర్శకత్వం వహించారు. ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో గురువారం 'ఊసులాడే..' అనే పాటను విడుదల చేశారు. భాస్కరభట్ల రచించిన ఈ గీతానికి రిషి ఎం సంగీతాన్నందించారు. ఆదిత్య, సమీర భరద్వాజ్ ఆలపించారు. ప్రేమబంధంలోని మధురానుభూతులకు అద్దం పట్టే గీతమిదని దర్శకుడు తెలిపారు. తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో సాగే ఈ కథలో చక్కటి సందేశం ఉంటుందని హీరో పేర్కొన్నారు. మీరారాజ్, వినోద్‌కుమార్, వాసు ఇంటూరి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: రిషి ఎం, రచన–దర్శకత్వం : బత్తుల సతీష్.

# కామెడీ ట్రాక్‌లో హే బలవంత్..



ప్రేక్షకులను అలరిస్తే చాలు పెద్ద స్టార్ కాస్ట్ లేకపోయినా చిన్న సినిమాలు కూడా థియేటర్లలో రాణిస్తాయి. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' విజయాలే దానికి నిదర్శనం. ఆ సినిమాలను విడుదల చేసిన బన్నీ వాస్, వంశీ నందిపాటి మరోసారి కలిసి సుహాస్ నటించిన 'హే బల్‌వంత్' చిత్రాన్ని తీసుకొచ్చారు. సీక్రెట్ బిజినెస్ కాన్సెప్ట్‌తో చేసిన ప్రమోషన్స్ ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. కృష్ణ (సుహాస్) చిన్నప్పటి నుంచే తండ్రి బల్‌వంత్ (నరేష్) చేస్తున్న బిజినెస్ చేయాలని నిర్ణయించుకుంటాడు. కానీ ఆ వ్యాపారం ఏమిటో అతనికి తెలియదు. దాన్ని దాచేందుకు బలవంత్ అతడిని బోర్డింగ్ స్కూల్‌లో పెడతాడు. చదువు పూర్తయ్యాక ఇంటికి వచ్చిన కృష్ణ, అనారోగ్యానికి గురైన తండ్రి స్థానంలో బిజినెస్ బాధ్యతలు తీసుకోవడానికి ఆఫీస్‌కు వెళ్తాడు. ఆ వ్యాపారాన్ని కళ్లారా చూసిన అతనికి పెద్ద షాక్ ఎదురవుతుంది. ఇంతకీ ఆ బిజినెస్ ఏమిటి? ఆ వ్యాపారం అతని ప్రేమ, తండ్రితో ఉన్న బంధాలపై ఎలాంటి ప్రభావం చూపిందనేదే కథ.నవ్విస్తూనే మనసులను హత్తుకునే కథ చెప్పాలనే ప్రయత్నం చేశాడు దర్శకుడు గోపి అచ్చర. ఈ ప్రయత్నం చాలా వరకు సక్సెస్ అయ్యింది. ఫస్ట్ హాఫ్‌లో సీక్రెట్ బిజినెస్ కామెడీ బాగా వర్క్ అవుతుంది. కృష్ణ బిజినెస్ ఐడియాలు, లవ్ ట్రాక్ సరదాగా సాగుతాయి. ఇంటర్వెల్‌కు ముందు వచ్చే ప్రకృతి వైద్యం ఎపిసోడ్ మంచి నవ్వులు పంచుతుంది. సుహాస్, సుదర్శన్, వెన్నెల కిశోర్ కలిసి చేసిన కామెడీ ట్రాక్ హైలెట్‌గా నిలుస్తుంది. ఇంటర్వెల్ ట్విస్ట్ కథపై ఆసక్తిని మరింత పెంచుతుంది. సీక్రెట్ బిజినెస్ నేపథ్యంతో సాగిన కథ సెకండ్ హాఫ్‌లో కిడ్నాప్ డ్రామా వైపు మళ్లుతుంది. ÷న్నెల కిశోర్ లవ్ ట్రాక్, అజయ్ ఘోష్ ఇంట్లో జరిగే సన్నివేశాలు వినోదాన్ని అందిస్తాయి. డెడ్ బాడీ చుట్టూ నడిచే ఎపిసోడ్ ఇంకా బెటర్ గా వుండాల్సింది. చివరి ఇరవై నిమిషాల్లో తండ్రి–కొడుకుల భావోద్వేగాన్ని బలంగా చూపించాలనే ప్రయత్నం ఆకట్టుకునేలా ఉంటుంది. సుహాస్ తనకు సూటయ్యే పాత్రలో మరోసారి మెప్పించాడు. కామెడీతో పాటు ఎమోషన్ సీన్స్‌లో కూడా ఆకట్టుకున్నాడు. శివానీ నాగారం మిత్ర పాత్రలో ఉత్సాహంగా కనిపించింది. నరేష్‌కు ఇచ్చిన ఎలివేషన్ సన్నివేశాలు వినోదంగా ఉంటాయి. సుదర్శన్ కామెడీ టైమింగ్ బాగా వర్క్ అయ్యింది. వెన్నెల కిశోర్, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్ పాత్రలు కథకు వినోదాన్ని జోడించాయి.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787